Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

PRAJA TELEVISION
The People's Favour

మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి
8309979541

రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622

ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 25 | సంచిక : 169 | హైదరాబాద్ | గురువారం 26 జూన్ 2025 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# ఫీజులు పెంచుకోవడానికి తప్పుడు లెక్కలా?

## అలాంటి ఇంజనీరింగ్ కాలేజీలపై కేసులు పెట్టండి

- విద్యా వ్యాపారాన్ని నియంత్రించాలి
- పాత ఫీజులతోనే కౌన్సెలింగ్ ప్రారంభించాలి
- విద్యాశాఖ అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

ఫీజులు పెంచుకునేందుకు.. తెలంగాణ ప్రవేశాలు, రుసుముల నియంత్రణ కమిటీ (టీఏఎఫ్ఆర్‌సీ)కి తప్పుడు పత్రాలు అందజేసిన ఇంజినీరింగ్ కళాశాలల యాజమాన్యాలపై కేసులు పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యాశాఖ అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో బుధవారం విద్యాశాఖపై సీఎం మూడు గంటలకుపైగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్ ఫీజులపై చర్చించినట్లు సమాచారం. కొన్ని కళాశాలలు అధ్యాపకులకు ఎక్కువ మొత్తంలో వేతనాలు ఇచ్చినట్లు, నిర్వహణ పనులకు అధికంగా ఖర్చు చేసినట్లు టీఏఎఫ్ఆర్‌సీకి తప్పుడు లెక్కలు సమర్పించాయన్న ఆరోపణలు వచ్చాయి. వీటి ఆధారంగా ఫీజుల పెంపును టీఏఎఫ్ఆర్‌సీ కమిటీ ప్రాథమికంగా నిర్ధారించి.. అందుకు యాజమాన్యాలు సమ్మతించినట్లు వారి సంతకాలు కూడా తీసుకుంది. ఈ విషయమై ముఖ్యమంత్రి సమీక్షలో అధికారులకు స్పష్టత ఇచ్చారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్.. టాస్క్‌ఫోర్స్ అంటూ ఇంజినీరింగ్ కళాశాలలను తనిఖీ చేయించినా, కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేకపోయారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించినట్లు సమాచారం. కొందరు విద్యను వ్యాపారంగా మార్చుకున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. "గత సర్కారు తీరులా కాకుండా మనం కొండను తవ్వాలి.. కళాశాలల దందాను నియంత్రించాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గరాదు. విద్యారంగంలో అవినీతి మరక కనపడవద్దు. రాష్ట్రంలో సాంకేతిక విద్య దేశానికి ఆదర్శంగా మారాలి. అందుకు అవసరమైన ప్రక్షాళన చర్యలు చేపట్టాలి" అని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు సమాచారం. ఈసారి పాత

- మిగతా 2వ పేజీలో





# 'ఖులా' విడాకులకు భర్త సమ్మతి అవసరం లేదు

## కుటుంబ న్యాయస్థానం తీర్పును సమర్థించిన హైకోర్టు

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

ముస్లిం మహిళ 'ఖులా' విడాకులు తీసుకునేందుకు చట్టబద్ధత ఉందని, అందుకు భర్త సమ్మతి అవసరం లేదని హైకోర్టు తేల్చిచెప్పింది. మతపరమైన సలహామండలి జారీచేసిన 'ఖులా' విడాకుల ధ్రువీకరణపత్రం సరైనదేనంటూ కుటుంబ న్యాయస్థానం ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన అప్పీలు పిటిషన్ విచారణ సందర్భంగా హైకోర్టు ఈ విషయాన్ని స్పష్టం చేసింది. ఈ మేరకు జస్టిస్ మౌసమి భట్టాచార్య, జస్టిస్ బి.ఆర్.మధుసూదన్‌రావులతో కూడిన డివిజన్ బెంచ్ అప్పీలు పిటిషన్‌ను కొట్టివేస్తూ.. ఫ్యామిలీ కోర్టు తీర్పును సమర్థించింది. ఓ ముస్లిం జంట 2012లో వివాహం చేసుకోగా, కొన్నేళ్ల కాపురం తర్వాత

- మిగతా 2వ పేజీలో



# హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

## పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

పంచాయతీ ఎన్నికల విషయంలో హైకోర్టు తీర్పును కాంగ్రెస్ స్వాగతిస్తోందని, కోర్టు తీర్పునకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహిస్తామని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు తమ పార్టీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్‌దే విజయమని ధీమా వ్యక్తం చేశారు. బనకచర్ల ప్రాజెక్టు పాపం మాజీ సీఎం కేసీఆర్‌దేనని ఆరోపించారు. ఆయన బుధవారం గాంధీభవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'మా తపనంతా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కోసమే. దీనిపై క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటారు. బీసీ రిజర్వేషన్లపై భాజపా నేతలు నోరు మెదపడం లేదు. వాటిని 21 శాతానికి తగ్గించింది గత భారాస సర్కారే. ఎమ్మెల్సీ కవిత భారాస హయాంలో బీసీల గురించి ఎందుకు మాట్లాడలేదు? ఇప్పుడు రైల్‌రోకో చేస్తామనడం హాస్యాస్పదం. ఆమెకు మద్దతుగా ఆర్.కృష్ణయ్య

- మిగతా 2వ పేజీలో



# మే నుంచి కాజీపేటలో రైలు కోచ్‌ల ఉత్పత్తి

## అందుబాటులోకి రానున్న 'మెము' రైళ్లు

### రైల్వే మంత్రితో కిషన్‌రెడ్డి సమావేశం

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ (ఆర్ఎంయూ) నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయని.. జనవరి నాటికి పూర్తి చేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. 2026 మే నెలలో కాజీపేట ఆర్ఎంయూలో మెయిన్ లైన్ ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్ (మెము) కోచ్‌ల ఉత్పత్తి ప్రారంభం అవుతుందని తెలిపారు. కేంద్ర గనుల శాఖ మంత్రి, భాజపా

- మిగతా 2వ పేజీలో



# 'శుభా'రంభం

## అంతరిక్ష కేంద్రానికి బయలుదేరిన శుభాంశు శుక్లా

- నేటి సాయంత్రం 4.30కి అంతరిక్ష కేంద్రానికి చేరిక
- 90% అనుకూలంగా వాతావరణం
- 41 ఏళ్ల తర్వాత భారత్ ఘనత
- ఎంతో అద్భుత యాత్ర: శుక్లా
- కేంద్ర క్యాబినెట్ ప్రశంస

ప్రజాతీర్పు ప్రతినిధి, దిల్లీ

భారత అంతరిక్ష చరిత్రలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతూ.. 140 కోట్ల మంది భారతీయుల ఆశలను మోస్తూ భారత వైమానిక దళ ఫైటర్ పైలట్ అయిన మన వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్షంలోకి దూసుకెళ్లారు. మరో ముగ్గురితో కలిసి భారత కాలమానం ప్రకారం బుధవారం మధ్యాహ్నం 12.01 గంటలకు అమెరికాలోని కెన్నడీ అంతరిక్ష కేంద్రం నుంచి యాక్సియం-4 మిషన్‌లో భాగంగా స్పేస్‌ఎక్స్‌కు చెందిన ఫాల్కన్-9 రాకెట్‌ద్వారా డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్‌లో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) ఆయన పయనమయ్యారు. గురువారం సాయంత్రం 4.30 గంటలకు ఆయన ఐఎస్ఎస్‌కు చేరుకుంటారు. 14 రోజులపాటు అక్కడ గడుపుతారు. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ యాత్ర బుధవారం ప్రారంభమైంది. అయితే ప్రయోగానికి 60 సెకన్ల ముందు ఓ చిన్న లోపాన్ని ఇంజినీర్లు సరిచేయడంతో సజావుగా సాగింది. 41 ఏళ్ల తర్వాత భారతీయుడొకరు అంతరిక్షంలోకి వెళ్లడం ఇదే తొలిసారి. ఈ యాత్ర సమయంలో

- మిగతా 2వ పేజీలో



# 'బనకచర్ల'ను చట్టపరంగా అడ్డుకుంటాం

## సాగునీటిపారుదల శాఖ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును చట్టపరంగా అడ్డుకుంటామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టంచేశారు. ఈ ప్రాజెక్టును నిర్మిస్తే తెలంగాణ ప్రయోజనాలకు కలిగే నష్టంపై బలమైన వాదనలు వినిపిస్తామన్నారు. హైదరాబాద్‌లోని నీటిపారుదల శాఖ కేంద్ర కార్యాలయంలో ఉన్నతాధికారులతో బుధవారం నిర్వహించిన సమీక్షలో మంత్రి మాట్లాడుతూ... "బనకచర్ల పథకంతో

- మిగతా 2వ పేజీలో

# 9 రోజుల్లో రైతు భరోసా జమ.. ఇదే తొలిసారి

## డిప్యూటీ సీఎం భట్టి ప్రకటన

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

రాష్ట్రంలో రైతుభరోసా పథకం కింద కేవలం తొమ్మిది రోజుల్లో రూ.8,744.13 కోట్లను రైతుల ఖాతాల్లో జమచేయడం ఇదే తొలిసారి అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. రైతుబంధు పథకం కింద గత భారాస ప్రభుత్వ పాలనలో ఏనాడూ సక్రమంగా పంపిణీ చేయలేదని ఆయన ఆరోపించారు. ఈ పథకం కింద గత 10 సంవత్సరాలలో సీజన్ వారీగా విడుదలైన నిధుల వివరాలను బుధవారం భట్టి విడుదల చేశారు. 2023లో అసెంబ్లీ ఎన్నికల ముందు యాసంగి సీజన్‌లో రైతుబంధు పథకం కింద భారాస ప్రభుత్వం నిధులు జమ చేయలేదని ఆయన విమర్శించారు. 2020లో మిగులు బడ్జెట్ ఉన్నప్పటికీ రైతుబంధు నిధుల పంపిణీకి గరిష్ఠంగా 169 రోజులు అంటే సుమారు ఐదున్నర నెలల సమయం తీసుకున్నారని ఆయన వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేనాటికి లోటు బడ్జెట్ ఉన్నా రైతుభరోసా కింద గత ప్రభుత్వంతో పోలిస్తే ఎకరాకు రూ.2,000 అదనంగా కలిపి ఏడాదికి రూ.12,000 ఇస్తోందన్నారు. ఈ వానాకాలం సీజన్‌లో కేవలం తొమ్మిది రోజుల్లో రూ.8,744.13 కోట్లను రైతుల

- మిగతా 2వ పేజీలో





# డ్రగ్స్ వినియోగం, రవాణాపై కఠినంగా వ్యవహరిస్తాం

## మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రజాతీర్పు ప్రతినిధి, ఖైరతాబాద్,

డ్రగ్స్ రహిత తెలంగాణ తమ ప్రభుత్వ ధ్యేయమని, మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై కఠినంగా వ్యవహరిస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం నెక్లెస్ రోడ్డులోని జలవిహార్‌లో తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ బ్యూరో, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్‌ల సాధికారిక శాఖ ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీస్, వికలాంగులు, వయోవృద్ధుల శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ..బంగారు భవిష్యత్తు ఉన్న యువత చెడు మార్గంలో వెళ్లొద్దని హితవు పలికారు. డ్రగ్స్ వాడే వారి వివరాలను 1908కి కాల్ చేసి

- మిగతా 2వ పేజీలో

# 'శుభా'రంభం



(మొదటి పేజీ తరువాయి)

వాతావరణం 90 శాతం అనుకూలంగా ఉందని శాస్త్రవేత్తలు ప్రకటించారు. నాసా, యాక్సియం స్పేస్, స్పేస్ఎక్స్ ఇందులో పాలుపంచుకున్నాయి. అంతరిక్ష యాత్ర ఆరంభాన్ని మన దేశంలోని పలు ప్రాంతాలతోపాటు పోలండ్, హంగరీ, అమెరికాల్లో పలువురు వీక్షించారు. రాకెట్ ప్రయోగం విజయవంతం కావడంపట్ల కేంద్ర క్యాబినెట్ హర్షం వ్యక్తం చేసింది. దేశం గర్వించదగిన క్షణమంటూ యాత్రను స్వాగతిస్తూ తీర్మానం చేసింది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ.. శుభాంశుకు శుభాకాంక్షలు తెలిపారు. అంతరిక్ష యానంలో ఉన్న శుక్లా.. ఎంత అద్భుత యాత్ర అంటూ భూకక్ష్యలోకి వెళ్లాక సంతోషాన్ని పంచుకున్నారు.

యాక్సియం-4 మిషన్‌లో భాగంగా ఫాల్కన్-9 రాకెట్‌ద్వారా శుభాంశు శుక్లా (భారత్), పెగ్గీ విట్సన్ (నాసా అంతరిక్ష మిషన్ మాజీ కమాండర్- అమెరికా), స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కీ -విస్నీవ్‌స్కీ (పోలండ్), టిబర్ కపు (హంగరీ) అంతరిక్షంలోకి దూసుకెళ్లారు. ప్రపంచం మొత్తం ఆసక్తిగా చూస్తుండగా నింగిలోకి దూసుకెళ్లిన వారు.. 10 నిమిషాల తర్వాత 200 కిలోమీటర్ల ఎత్తులోని భూకక్ష్యలోకి ప్రవేశించారు. డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్ 28 గంటలు ప్రయాణించి గురువారం సాయంత్రం 4.30 గంటలకు ఐఎస్ఎస్‌కు చేరుకుంటుంది. 41 ఏళ్ల కిందట 1984లో సోవియట్ రష్యాకు చెందిన సల్యూత్-7 స్పేస్ స్టేషన్ నుంచి రాకేశ్ శర్మ అంతరిక్షంలోకి వెళ్లి వచ్చారు. ఆ తర్వాత మళ్లీ శుభాంశు శుక్లాకు ఈ అవకాశం దక్కింది. కక్ష్యలోకి ప్రవేశించిన తర్వాత తమ సరికొత్త క్యాప్సూల్ పేరును 'గ్రేస్'గా వ్యోమగాములు వెల్లడించారు.

ఈ మిషన్‌ను పెగ్గీ విట్సన్.. కమాండ్ చేస్తారు. శుభాంశు శుక్లా.. పైలట్‌గా సేవలందిస్తారు. స్లావోస్జ్, టిబర్.. మిషన్ స్పెషలిస్టులుగా వ్యవహరిస్తారు.

అమెరికా అధ్యక్షుడు ట్రంప్, భారత ప్రధాని మోదీల సంకల్పంలో భాగంగా ఇస్రోతో కలిసి ఈ యాత్ర చేపట్టామని నాసా ఒక ప్రకటనలో వెల్లడించింది.

### 'దేశ ప్రజలారా.. నమస్కారం'

అంతరిక్షంలో పయనిస్తున్న శుభాంశు శుక్లా.. యాత్రానుభవాలను పంచుకున్నారు. భూకక్ష్యలోకి ప్రవేశించిన అనంతరం ఆయన తన స్పందనను తెలియజేశారు. 'నా దేశ ప్రజలారా.. నమస్కారం. 41 ఏళ్ల తర్వాత మనం అంతరిక్షానికి చేరుకున్నాం. ఇది ఒక గొప్ప ప్రయాణం. మేం ఇప్పుడు సెకనుకు 7.5 కిలోమీటర్ల వేగంతో భూమి చుట్టూ తిరుగుతున్నాం. నా భుజాలపై మూడు రంగుల జాతీయ జెండా ఉంది. అది.. నేను మీ అందరితో ఉన్నానని గుర్తు చేస్తోంది. ఇది ఐఎస్ఎస్‌కు నా ప్రయాణ ప్రారంభం మాత్రమే కాదు. భారతీయ మానవసహిత స్పేస్‌క్రాఫ్ట్ ప్రయాణం. మీరందరూ ఈ యాత్రలో భాగస్వాములు కావాలని కోరుకుంటున్నా. మనందరం కలిసి భారత మానవసహిత అంతరిక్ష యాత్రను విజయవంతం చేద్దాం' అని 39 ఏళ్ల శుభాంశు శుక్లా పిలుపునిచ్చారు.

'ఎంత అద్భుత యాత్ర (క్యా కమాల్ కీ రైడ్ థీ'). ఇది నా ఒక్కడి అంతరిక్ష యాత్ర కాదు. ఇది భారత దేశం చేపట్టిన మానవ సహిత అంతరిక్ష యాత్రకు శుభారంభం. నా ఒక్కడి ఛాతీయేకాదు.. భారతీయులందరి ఛాతీలు ఈ యాత్రను చూసి ఉప్పొంగాలి. జై హింద్. జై భారత్' అంటూ హిందీలో శుక్లా సందేశం వినిపించారు.

### లఖ్‌నవూలో సంబరాలు

శుభాంశు శుక్లా అంతరిక్ష పయనం సందర్భంగా ఆయన చదువుకున్న లఖ్‌నవూలోని సిటీ మాంటిస్సోరి పాఠశాలలో భావోద్వేగ వాతావరణం నెలకొంది. ఒకవైపు సంబరాలు, మరోవైపు ఆనంద భాష్పాలతో నిండిపోయింది. శుభాంశు తల్లిదండ్రులతోపాటు పలువురు ఈ పాఠశాలలో జరిగిన సంబరాల్లో పాల్గొన్నారు. భాంగ్రా నృత్యాలతోపాటు భారత్ మాతా కీ జై అంటూ నినదించారు.

### 60 ప్రయోగాలు

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో 14 రోజులపాటు గడపనున్న వ్యోమగాములు.. దాదాపు 60 ప్రయోగాలు చేస్తారు. ఇందులో హ్యూమన్ ఫిజియాలజీ, న్యూట్రిషన్, సీడ్ జెర్మినేషన్‌లలో మైక్రో గ్రావిటీ పరిశోధనలున్నాయి. పలు కార్యక్రమాల్లో అంతరిక్షం నుంచే శుక్లా పాల్గొంటారు. అందులో ప్రధానితో సంభాషణ ఉంది. యాత్రలో భాగంగా ఆయా దేశాల్లో స్థానికంగా లభించే ఆహారాన్నే వ్యోమగాములు తినునున్నారు.

# డ్రగ్స్ వినియోగం, రవాణాపై కఠినంగా వ్యవహరిస్తాం



(మొదటి పేజీ తరువాయి)

తెలియజేయాలని కోరారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ..డ్రగ్స్ విక్రయంపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని సూచించారు. మాదకద్రవ్యాలతో కలిగే నష్టాలపై సూర్య తేజ నిర్మించిన లఘు చిత్రాన్ని యువత, మంత్రులు, ఉన్నతాధికారులు తిలకించి పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ర్యాలీలో కొనసాగారు. కార్యక్రమంలో సీపీ సీవీ ఆనంద్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి అనితా రామచంద్రన్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి, వయోవృద్ధుల శాఖ సంచాలకులు శైలజ, ఎక్సైజ్ శాఖ కమిషనర్ హరి కిరణ్, అదనపు సీపీ సుధీర్ బాబు, ఏడీ రాజేందర్, నటుడు నిఖిల్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ చికిత్స అందించాలి

రహదారి ప్రమాదాల బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించడం ద్వారా వారి ప్రాణాల్ని కాపాడొచ్చని, ఈ విషయంలో పోలీసు, వైద్య, రవాణా శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. రోడ్డు ప్రమాద బాధితులకు ఉచితంగా రూ.1.5 లక్షల వరకు వైద్య సహాయం అందించేందుకు వీలు కల్పిస్తూ కేంద్ర రహదారులు, రవాణాశాఖ గత నెలలో నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో బుధవారం మంత్రి పొన్నం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ పథకాన్ని తీసుకువచ్చిన కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో డీజీపీ జితేందర్, అటవీశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి అహ్మద్ నదీమ్, వైద్య శాఖ ముఖ్యకార్యదర్శి క్రిస్టినా, రవాణా శాఖ కమిషనర్ సురేంద్రమోహన్, శివసేనరెడ్డి పాల్గొన్నారు.

### డ్రగ్స్ నిర్మూలనకు మిషన్ పరివర్తన్

రాష్ట్రస్థాయిలో మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు 'మిషన్ పరివర్తన్' కింద తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరోతో కలిసి డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమాలు చేపడుతున్నామని దివ్యాంగుల సంక్షేమశాఖ డైరెక్టర్ బి. శైలజ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే 66 మంది కమ్యూనిటీ ఎడ్యుకేటర్స్‌ను నియమించామని... వీరి ద్వారా పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈనెల 26న మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా దివ్యాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమాలను వివరించారు. ఇందులో భాగంగా సైదాబాద్ బాలల పరిశీలన గృహంలో మాదకద్రవ్యాలకు అలవాటైన పిల్లలకు అవగాహన కల్పించడంతో పాటు పునరావాస చికిత్స అందిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పరిశీలన గృహాల్లో వీటిని ఏర్పాటు చేస్తామని వివరించారు.

# హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడటం విచారకరం. భాజపా ఎంపీగా ఉన్న ఆయన బీసీ రిజర్వేషన్ల బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలి. ఎమ్మెల్యే చనిపోతే ఆ కుటుంబానికి సీటు వదిలేసే ఆనవాయితీని గతంలో కేసీఆరే కాలరాశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పోటీ చేస్తాం. అక్కడ కాంగ్రెసే గెలుస్తుంది.

### జులై 4న ఖర్గే రాక

ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కేలా గత భారాస ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడింది. జడ్జీలు, సినీ నటులు, బ్యూరోక్రాట్లు, ప్రతిపక్ష నేతలు, చివరికి సొంత పార్టీ నేతలను కూడా వదల్లేదు. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్‌తో పాటు పలు పథకాల్లో జరిగిన కుంభకోణాలను బయటకు తీస్తాం. ఎవరినీ వదిలిపెట్టం. ప్రభుత్వంపై భారాస సోషల్ మీడియాలో అసత్యాలు ప్రచారం చేస్తోంది. వాటిని ప్రజలు నమ్మొద్దు. పోతిరెడ్డిపాడు కట్టుకొమ్మని జీవోలు ఇచ్చింది భారాస కాదా? మిగులు జలాలను మాత్రమే ఆంధ్రప్రదేశ్ వాడుకోవాలి. బనకచర్లను కచ్చితంగా అడ్డుకుంటాం. జులై 4న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ రానున్నారు. ఉదయం రాజకీయ వ్యవహారాల కమిటీ(పీఏసీ) సమావేశంలో, సాయంత్రం పీసీసీ కార్యవర్గ సమావేశంలో పాల్గొంటారు' అని మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. విలేకరుల సమావేశంలో కార్పొరేషన్ల ఛైర్మన్లు ఈరవత్రి అనిల్, జనక్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# 'బనకచర్ల'ను చట్టపరంగా అడ్డుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణకు ఏర్పడనున్న ముప్పుపై సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి ఈ నెల 19న కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు వివరంగా పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చాం. ఆ ప్రాజెక్టు ప్రీ-ఫీజిబిలిటీ నివేదికను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించొద్దని, తిరస్కరించాలని తేల్చి చెప్పాం. దాంతో నివేదికను ఆమోదించలేదని, త్వరలోనే ఎపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. పదేళ్ల భారాస పాలనలో పుట్టుకొచ్చిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును ఏపీలో నిర్మిస్తే రాష్ట్ర ప్రయోజనాలకు కలిగే నష్టంపై ఈ నెల 30న మధ్యాహ్నం 3 గంటలకు ప్రజాభవన్‌లో పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను ఏర్పాటు చేశాం" అని పేర్కొన్నారు.

సొరంగాల నిర్మాణంలో అపార అనుభవమున్న ఇద్దరు ప్రముఖ సైనికాధికారులను రాష్ట్ర నీటిపారుదల శాఖలోకి తీసుకునేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. భారత సైన్యంలో ఇంజినీర్-ఇన్-చీఫ్‌గా పనిచేసిన జనరల్ హర్పల్‌సింగ్‌ను నీటిపారుదల శాఖకు సలహాదారుడిగా ఉండాలని ఆహ్వానించాం. అంతర్జాతీయ స్థాయిలో పేరు గడించిన టన్నెల్ టెక్నాలజీ నిపుణుడు పరీక్షిత్ మెహ్రా నీటిపారుదల శాఖలో చేరనున్నారు" అని వెల్లడించారు. కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్సీ అంజాద్ హుస్సేన్, ఓఅండ్ఎం ఈఎన్సీ శ్రీనివాస్, డిప్యూటీ ఈఎన్సీ శ్రీనివాస్, నల్గొండ ప్రాజెక్టుల సీఈ అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నీటిపారుదల శాఖలో 17 ఏళ్లుగా సహాయ కార్యనిర్వాహక ఇంజినీర్లు(ఏఈఈ)గా పనిచేస్తున్న వారికి నిబంధనల మేరకు పదోన్నతులు కల్పించే చర్యలు చేపట్టాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బుధవారం ఆదేశించారు. హైదరాబాద్‌లోని జలసౌధలో మంత్రిని 2008 బ్యాచ్ ఏఈఈలు కలిసి తమకు సుదీర్ఘకాలంగా పదోన్నతులు లేకపోవడాన్ని వివరించారు. స్పందించిన ఆయన వెంటనే సంబంధిత ఇంజినీర్లకు తగిన పదోన్నతులు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్‌ను ఆదేశించారు. ఏఈఈలు ఈ సందర్భంగా శాఖలో 125 డీఈఈ పోస్టులు ఖాళీగానే ఉన్నాయని, వాటిలో తమను భర్తీ చేయాలని మంత్రిని కోరారు.

కాళేశ్వరంలో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై ఎన్‌డీఎస్‌ఏ ఇచ్చిన నివేదికలపై మంత్రి ఉత్తమ్ సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... "ఎన్‌డీఎస్‌ఏ సూచనలను వెంటనే అమలులోకి తేవాలి. పునరుద్ధరణ పనులను త్వరగా పూర్తి చేసేందుకు ప్రతి వారం సమీక్ష సమావేశం నిర్వహిస్తా. కేంద్ర జలసంఘం సూచనలకు అనుగుణంగా పనులను వేగవంతం చేయాలి. డిండి ప్రాజెక్టు భూసేకరణపై సంబంధిత జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహించాలి. ఎస్ఎల్‌బీసీ పురోగతిపై అంతర్జాతీయ స్థాయి ఏజెన్సీలతో చర్చించి ప్రతిపాదనలను స్వీకరిస్తాం. ఖర్చుకు వెనకాడకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పనులను చేపట్టాలి. నీటిపారుదల శాఖలో పెండింగ్‌లో ఉన్న పదోన్నతుల ప్రక్రియను వేగవంతం చేయాలి. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రధాన ప్రాజెక్టుల్లో పూడికతీతపై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశాం. నాగార్జునసాగర్‌లో పూడికతీత పనులు వెంటనే ప్రారంభించాలి. ఈ విషయంపై ఏపీ ప్రభుత్వానికి సమాచారం అందించాలి. సీతారామ ప్రాజెక్టుకు ప్రస్తుతం కేటాయించిన నిధుల పరిమితులకు లోబడి అదనపు ప్యాకేజీలను రూపొందించేలా దృష్టి సారించాలి.



## ఘనంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుని కూతురు రిసెప్షన్

### నూతన వధూవరులకు శుభాకాంక్షలు అందజేసిన ప్రముఖులు

ప్రజాతీర్పు ప్రతినిధి, వేములవాడ

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లాయక్ పాషా చిన్న కుమార్తె వివాహ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. కరీంనగర్ పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది కీర్తిశేషులు గులాం రబ్బాని కుమారుడైన అఫ్రోజ్ యస్దాని తో లాయక్ పాషా కుమార్తె వివాహం ఘనంగా జరిగింది. పెళ్లి తర్వాత ఆనవాయితీగా నిర్వహించే రిసెప్షన్ (వలీమా) వేడుకలు సైతం ఘనంగా జరిగాయి. కరీంనగర్ పట్టణంలోని ఐబీఏ గార్డెన్స్ లో జరిగిన రిసెప్షన్ వేడుకలకు మాజీ శాసనసభ్యులు సుంక రవి శంకర్ , జిల్లా వైద్యాధికారి మహేష్ రావు లతోపాటు పెద్ద సంఖ్యలో న్యాయవాదులు, జర్నలిస్టులు, వైద్యులు, పోలీసు అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. రిసెప్షన్ పార్టీలో పెళ్లి కుమారుడు అఫ్రోచ్ యస్ దాని మహమ్మద్ కుటుంబ సభ్యులు బంధువులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులకు ముబారక్ తెలిపారు.

## ఫీజులు పెంచుకోవడానికి తప్పుడు లెక్కలా?

(మొదటి పేజీ తరువాయి)

ఫీజులతోనే ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ నిర్వహించాలని ఇప్పటికే ఆదేశించిన సీఎం.. తాజాగా మరోసారి అదే విషయాన్ని చెప్పినట్లు తెలిసింది. ఎవరైనా కోర్టును ఆశ్రయించే అవకాశం ఉన్నందున.. న్యాయపరమైన సలహాలు తీసుకుని కౌన్సెలింగ్ నిర్వహించాలని సీఎం ఆదేశించారు. ఈ సమీక్ష ముగిసిన అనంతరం సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన.. అడ్వొకేట్ జనరల్‌ను, ఇతర న్యాయ నిపుణులను సంప్రదించారు. కౌన్సెలింగ్ షెడ్యూల్ జారీ చేయాలని ప్రభుత్వం ఆదేశించిన క్రమంలో.. ఉన్నత విద్యామండలి, సాంకేతిక విద్యాశాఖ అధికారులు చర్చించి షెడ్యూల్‌ను విడుదల చేయనున్నారు. ప్రవేశాల కమిటీ ఛైర్మన్ అయిన రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డిని సీఎం సమీక్ష సమావేశానికి ఆహ్వానించకపోవడం చర్చనీయాంశమైంది.

### ఐఏఎస్‌లూ.. బడులను సందర్శించాలి: సీఎం

రాష్ట్రంలో విద్యా వ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లాల్లో కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు వారంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని లక్ష్యం విధించారు. ఐఏఎస్ అధికారులందరూ బడులతోపాటు అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను విధిగా తనిఖీ చేయాలన్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ బడుల్లో 48 వేల మంది చేరారని అధికారులు చెప్పగా.. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నూతన తరగతి గదులు నిర్మించాలని సీఎం ఆదేశించారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలూ పెరుగుతున్నందున వారికి వసతులు కల్పించాలని సూచించారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా ఇంటర్మీడియట్/తత్సమాన కోర్సుల్లో చేరేలా చూడాలని నిర్దేశించారు. ఇంటర్మీడియట్ అనంతరం నైపుణ్య కోర్సుల్లో శిక్షణ పొందితే వారి జీవనోపాధికి ఢోకా ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తయారు చేసే మహిళలకు కట్టెల పొయ్యి బాధల నుంచి విముక్తి కల్పించాలని.. సోలార్ కిచెన్ల ఏర్పాటుపై దృష్టి సారించాలని ఆదేశించారు. సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు నవీన్ నికోలస్, విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి ఎం. హరిత, జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్ ఆచార్య కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## 'ఖులా' విడాకులకు భర్త సమ్మతి అవసరం లేదు

(మొదటి పేజీ తరువాయి)

కలతలు చెలరేగాయి. భర్త తనను హింసిస్తున్నాడంటూ.. భార్య 'ఖులా' విడాకులు కోరింది. భర్త అందుకు సమ్మతించకపోవడంతో మతపరమైన సలహామండలిని ఆశ్రయించింది. దంపతుల మధ్య సయోధ్య కుదిర్చే ప్రయత్నంలో భాగంగా సలహామండలి మూడుసార్లు భర్తకు నోటీసులు జారీ చేసింది. ఆ నోటీసులకు ఆయన స్పందించకపోవడంతో.. సలహామండలి 2020 అక్టోబరు 5న 'ఖులానామా(విడాకులపత్రం)' జారీ చేసింది. ఖులానామా చెల్లుబాటును సవాల్ చేస్తూ భర్త ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు. వివాహాన్ని రద్దుచేసే చట్టబద్ధమైన అధికారం సలహామండలికి లేదని, ఖాజీ లేదా న్యాయస్థానానికి మాత్రమే ఆ అధికారం ఉందని ఆయన తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. ముస్లిం పర్సనల్ లా(షరియత్) అప్లికేషన్ యాక్ట్, 1937లోని సెక్షన్ 2 ప్రకారం న్యాయస్థానాల జోక్యం లేకుండానే 'ఖులా' ద్వారా విడాకులు తీసుకోవచ్చని భార్య తరఫు న్యాయవాదులు వాదించారు. ఇరువర్గాల వాదనల అనంతరం భర్త పిటిషన్‌ను ఫ్యామిలీ కోర్టు తోసిపుచ్చింది. తాజాగా హైకోర్టు ఆ తీర్పును సమర్థించింది.

## మే నుంచి కాజీపేటలో రైలు కోచ్‌ల ఉత్పత్తి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి మంగళవారం రాత్రి దిల్లీలో అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశమయ్యారు. తెలంగాణకు సంబంధించిన వివిధ రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై చర్చించారు. ఈ సందర్భంగా వైష్ణవ్ మాట్లాడుతూ.. రైల్వే ప్రయాణాన్ని మరింత సులభతరం చేసేందుకు మెము రైళ్లను త్వరలోనే ప్రవేశపెట్టనున్నట్లు కిషన్‌రెడ్డికి వివరించారు. 16-20 కోచ్‌లు ఉండే మెము రైళ్లను.. గ్రామీణ ప్రాంతాలు, సెమీ-అర్బన్ ప్రాంతాలకు అనుసంధానించడంతో పండగల సమయంలో ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉంటుందని రైల్వేమంత్రి స్పష్టం చేశారు. 716కోట్లతో ఆర్ఎంయూనిర్మాణపనుల్ని7నెలల్లోపూర్తి చేస్తామని పేర్కొన్నారు.

## 9 రోజుల్లో రైతు భరోసా జమ.. ఇదే తొలిసారి

(మొదటి పేజీ తరువాయి)

ఖాతాల్లో జమచేయడం దేశ చరిత్రలోనే ఓ రికార్డు అని ఆయన పేర్కొన్నారు. కుటీర పరిశ్రమలకు తమ ప్రభుత్వం అన్నివిధాలా ప్రోత్సాహం అందిస్తుందని భట్టి విక్రమార్క చెప్పారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని అంబేడ్కర్ విగ్రహం వద్ద మైదానంలో 'బీసీ కులవృత్తుల వస్తు ప్రదర్శన' ప్రారంభమైంది. మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్‌లతో కలిసి భట్టి విక్రమార్క ప్రదర్శన ప్రారంభించారు. 30 స్టాళ్లలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శన ఈ నెల 29 వరకు జరగనుంది. స్టాళ్లను పరిశీలిస్తూ భట్టి విక్రమార్క కుమ్మరి స్టాల్‌లో కుండను తయారు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ లాంటి నగరంలో యాంత్రిక జీవనానికి అలవాటు పడిన ప్రజలు బయటకు వచ్చి కుటీర పరిశ్రమల్లో తయారైన వస్తువులను కొనుగోలు చేసేందుకు ఇదో మంచి అవకాశమన్నారు. పొన్నం మాట్లాడుతూ ప్రతి ఆషాఢ మాసంలో బోనాల ఉత్సవాల్లో బోనం మొదలు ప్రతి వస్తువు కుల వృత్తుల నుంచే రూపొందుతుందన్నారు.

# ఒక ఎకరా రైతు కు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ రూ,19 వేలు.

- రైతులకు బాకీ ఉన్న రైతు భరోసా రూపాయలు వెంటనే ఇవ్వాలి.
- బిఆర్ఎస్ నర్సంపేట రూరల్ మండల పార్టీ డిమాండ్.



**నర్సంపేట జూన్ 25 ప్రజా తీర్పు :** బిఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య నాయకుల సమావేశం నర్సంపేటలో ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత రైతు భరోసా ఎకరాకు రూ 15 వేలు ఇస్తాం అని చెప్పి ఇవ్వకుండా రైతులకు ఎకరాకు రూ 19 వేలు బాకీ ఉన్నదని అట్టి రూపాయలు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతులకు కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత 2023-24 రబీ లో ఒక్కో ఎకరాకు రూ,2500/- ఇవ్వకుండా ఎగ్గోటారు. 2023 - 24 లో వానాకాలంలో ఒక్కో ఎకరాకు రూ,7500/- ఎగ్గొట్టారు. 2024 - 25 రభి లో ఒక్కో ఎకరాకు రూ,7500/- ఎగొట్టారు.(3 ఎకరాల లోపు ఉన్న రైతులకు ఎకరాకు రూ 6000/- వేశారు.మిగత రైతులకు ఎగ్గోటారు) 2024 - 25 వానాకాలం లో ఒక్కో ఎకరాకు రూ,1500/- ఎగ్గోటారు.మొత్తం నాలుగు సీజన్లకు కలిపి ఒక ఎకరా ఉన్న రైతు కు రైతు భరోసా రూ,19000/-(పంతొమ్మిది వెళు బాకీ ఉన్నారు). ఇట్టి బాకీ ఉన్న రైతు భరోసా రూపాయలు రైతులకు వెంటనే రైతులకు ఇవ్వాలని మండల పార్టీ తరుపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహారాములు, క్లస్టర్ ఇన్చార్జి లు మోతే జై పాల్ రెడ్డి,మోతే పద్మ నాభా రెడ్డి,కోడారి రవి,మోటూరి రవి,కందుల రాజి రెడ్డి,సంగెం శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## రాజన్న కోడెల దాణ కోసం పచ్చిగడ్డి సాగు చేయాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- మూడు గ్రామాల్లోని 82 ఎకరాల ప్రభుత్వ భూముల్లో పెంచాలని ఆదేశం
- గోశాలలో నియమించిన సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలి
- తిప్పాపూర్ గోశాల ఆకస్మిక తనిఖీ



**ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్, వేములవాడ జూన్ 25**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన గోశాలలోని కోడెల దాణ కోసం పచ్చి గడ్డిని సాగు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ గోశాలను కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా గోశాల ఆవరణ, కోడెలు, గడ్డిని పరిశీలించారు అనంతరం కలెక్టర్ మాట్లాడారు.గోశాల ఆవరణలో మట్టిని చదును చేయించాలని, నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కోడలకు నిత్యం పచ్చిగడ్డి అందించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వేములవాడ పరిధిలోని హనుమక్కపల్లిలో 22 ఎకరాలు, మర్రిపల్లిలో 40 ఎకరాలు, మూధపల్లిలోని 20 ఎకరాలు మొత్తం 82 ఎకరాల ప్రభుత్వ భూముల్లో పచ్చి గడ్డి పెంపకానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డిని ఆదేశించారు. అలాగే గోశాలలో పనిచేసేందుకు ఇటీవల నియమించిన సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలని, వారికి డ్రెస్ కోడ్ ,ఐడి కార్డ్ అందించాలని సూచించారు, సిబ్బంది నిర్వర్తించాల్సిన విధులపై శిక్షణ అందజేయాలని, అలాగే సైలేజ్ బేరింగ్ మిషన్ కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రాజన్న ఆలయ ఇన్చార్జి ఈవో రాధాభాయ్, పశుసంవర్ధక అధికారి రవీందర్ రెడ్డి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## (27).న హైదరాబాదులో ఇందిరా పార్క్ వద్ద జరిగేధర్నాను విజయవంతం చేయండి....

**డి.టి.ఎఫ్. జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి**




**(ప్రజా తీర్పు ప్రతినిధి జమ్మికుంట): జూన్:25: బుధవారం:**

ప్రభుత్వ విద్యను విధ్వంసం చేసే విధానాలను ప్రతిఘటిస్తూ... విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల (27)న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని డి. టి. ఎఫ్ .జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి అన్నారు. బుధవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోరపల్లిలో కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సర్దుబాటు విషయంలో తెచ్చిన (25 )జీ.వో నిబంధనలను రద్దు చేయాలని, విద్యా వ్యవస్థను ధ్వంసం చేసే విధానాలను మానుకోవాలని , విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణను అరికట్టి ప్రభుత్వ పాఠశాలలను, ప్రభుత్వ విద్యను అభివృద్ధి పరచుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో విదేశీ ప్రైవేట్ విశ్వ విద్యాలయాలను అనుమతివ్వకూడదని ప్రాథమిక పాఠశాలల్లో ప్రమాణాలు గల పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టి అందుకు సుశిక్షితులైన ఉపాధ్యాయులను నియమించాలని, విద్యారంగానికి (20) .శాతం బడ్జెట్ కేటాయించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగంలో ఉన్న (30 )వేల పాఠశాలలను అభివృద్ధి చేసి , ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి పథంలో నడపాలని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ.. విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో( 27 ).న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహిస్తున్న ధర్నాకు విద్యా పరిరక్షణ కమిటీ భాగస్వామ్య సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీ.టీ.ఎఫ్. మండల అధ్యక్షులు వేణుమాధవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు. ఎమ్. సమ్మయ్య, పి . రాజయ్య, పి . రాజు , కుమారస్వామి, రవికాంత్ రాజు , పద్మ , విజెందర్ రెడ్డి, సంపత్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కపిల్ విద్యావారధి.కి ఎంపికైన స్పందన




**(ప్రజా తీర్పు ప్రతినిధి జమ్మికుంట): జూన్: 25: బుధవారం:**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోరపల్లి గ్రామంలో (2024-25) విద్యా సంవత్సరంలో పదవ తరగతి మొదటి ర్యాంక్ సాధించిన స్పందన. ఇటీవల కపిల్ చిట్ఫండ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ రాసి ఉన్నత మార్కులు సాధించి. కపిల్ విద్యా వారధి.కి ఎంపిక కాగా, కపిల్ చిప్ఫండ్ వారు గిరివేన స్పందన ఎంతవరకు, చదివితే అంతవరకు, ఏ కోర్సు చదివితే, ఆ కోర్సులకు, సంబంధించిన ఫీజులను మొత్తం చెల్లిస్తామని కపిల్ సంస్థ తెలిపింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిడిదొడ్డి సమ్మయ్య, మండల విద్యాధికారి మంతెన హేమలత, అమ్మ ఆదర్శ కమిటీ చైర్పర్సన్ బండారి రజిత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాళ్లపల్లి శ్రీనివాస్, గ్రామస్తులు గిరివేన శ్రీనివాస్, కల్లెపెల్లి జంపయ్య, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తదితరులు అభినందించారు, ఈ సందర్భంగా విద్యాధికారి హేమలత మాట్లాడుతూ... ఉపాధ్యాయుల శ్రద్ధ,విద్యార్థుల కృషి వల్ల కోరపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని ,విద్యార్థులు, ఉత్తమ ఫలితాలు సాధించారని అన్నారు. ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య మాట్లాడుతూ... విద్యార్థులు గిరివేన స్పందన ను ఆదర్శంగా తీసుకొని, మంచిగా చదివి పాఠశాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని అన్నారు. స్పందన మాట్లాడుతూ... తన విజయానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల బాధ్యతాయుతమైన బోధనే కారణమని అందుకు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. అనంతరం స్పందన తల్లిదండ్రులను ఉపాధ్యాయ బృందం శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ పాలనలో అమలు అవుతున్న అప్రకటిత ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా పోరాడాలి

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ కోరబోయిన కుమార స్వామి**




**నర్సంపేట జూన్ 25 (ప్రజాతీర్పు)**

1975 సంవత్సరాల క్రితం ఇందిరాగాంధీ దేశంలో విధించిన ఎమర్జెన్సీ 50 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా వ్యతిరేక దీనంగా సిపిఎం పట్టణ కమిటి సభ్యులు కామ్రేడ్ గడ్డమిది బాలకృష్ణ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొరబోయినకుమార స్వామి మాట్లాడుతూ 1975జూన్ 25న నాటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రజల ప్రజాస్వామ్య హక్కులను తుంగలో తొక్కి దేశంలో ఎమర్జెన్సీ విధించి ప్రతిపక్ష పార్టీల నేతలను, కార్యకర్తలను నిర్బంధించి నెలల తరబడి జైల్లో పెట్టారని, ప్రధానంగా సిపిఎం నాయకులపై తీవ్ర నిర్భందం ప్రయోగించారని అన్నారు. ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీలు దేశంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేశాయని పోరాటాలకు తలొగ్గి 21నెలల అమలులో ఉన్న ఎమర్జెన్సీనీ ఎత్తివేశారని అన్నారు. గత 10సంవత్సరాలుగా దేశంలో అధికారం లో ఉన్న మోడి ప్రభుత్వము ప్రజల ప్రజాస్వామ్య హక్కులను కాలరాశి, ప్రతిపక్ష పార్టీల నేతలను, కార్యకర్తలను జైల్లో పెడుతూ నిర్భందన్ని ప్రయోగిస్తూ అప్రకటిత ఎమర్జెన్సీ నీ దేశంలో అమలు చేస్తూ, దొంగే దొంగా దొంగా అన్నట్లు నాటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా ప్రకటనలు ఇవ్వడం మోడి దివాలాకోరుతనానికి నిదర్శనం అని, నాటి ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా మాట్లాడే నైతిక అర్హత మోడీకి లేదని అన్నారు.నాటి మన నాయకులు ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రస్తుతం దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వము అమలుచేస్తున్న అప్రకటిత ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా ప్రజలను పొరటాల్లోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు బుర్రి ఆంజనేయులు,అన్వర్,కందికొండ రాజు, కార్తీక్, అనీల్, ఫరీద,విజయ,స్వప్న, నాగమణి, రుదర్రపు లక్ష్మి కే.శ్రీనివసరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా ఏ.ఐ.ఎస్.బి 75 వ వార్షికోత్సవం. ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్....

**వరంగల్ జిల్లా, జూన్ 25,(ప్రజా తీర్పు):**

ఏ.ఐ.ఎస్.బి 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ వేణు రావు కాలనీ లోని ఏకశిల జూనియర్ కళాశాల వద్ద ఏ.ఐ.ఎస్.బి జండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్ పాల్గొని జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఏ.ఐ.ఎస్.బి 1951 జూన్ 25 న పశ్చిమ బెంగాల్ రాష్ట్రం లో ఏర్పడి సోషలిజం ,శాంతి, అభ్యుదయం అనే నినాదాలతో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాల సాధన కోసం గత 74 వ ఏళ్ల నుండి విద్యారంగ సమస్యల పరిష్కారానికి దేశ వ్యాప్తంగా అలుపెరుగని పోరాటాలు కొనసాగిస్తుందని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విద్యారంగానికి కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తూ, ప్రభుత్వ విద్యాసంస్థలను నిర్వీర్యం చేస్తున్నాయి అని ఆరోపించారు. ప్రభుత్వ అసమర్ధత విధానాల వల్ల పేద విద్యార్థులకు విద్య అందని ద్రాక్షగా మారిందని ఆరోపించారు , ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్య వ్యతిరేక విధానాలపై భవిష్యత్తు పోరాటాలకు మరింత బలంగా నిర్వహించడానికి విద్యార్థులు ఏ.ఐ.ఎస్.బి లో చేరాలని అయినా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.బి జిల్లా కన్వీనర్ రోహిత్, జిల్లా నాయకులు పెండ్యాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## మూడు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టండి: ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు..!!

**(ప్రజా తీర్పు ప్రతినిధి జమ్మికుంట): జూన్: 25: బుధవారం:**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది.( 2025,) సెప్టెంబర్ (30) లోపు తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. గ్రామ పంచాయతీ ఎన్నికలు సకాలంలో నిర్వహించాలంటూ.. దాఖలైన (6 )పిటిషన్లపై హైకోర్టు విచారణ చేపట్టిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్లపై (2025), జూన్( 23)న హైకోర్టు ఇరువర్గాల వాదనలు విని తీర్పు రిజర్వ్ చేసింది. బీ.సీ రిజర్వేషన్ల వల్ల ఎన్నికల నిర్వహణ ఆలస్యమైందని, పంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి నెల రోజుల గడువు కావాలని విచారణ సందర్భంగా, తెలంగాణ ప్రభుత్వం కోరింది. లోకల్ బాడీ ఎన్నికల నిర్వహణకు( 60) రోజుల సమయం కావాలని రాష్ట్ర ఎన్నికల సంఘం హైకోర్టుకు తెలిపింది. ఇరువర్గాల వాదనల అనంతరం, బుధవారం (జూన్ 25) వ.తేదీ.న జస్టిస్ టి.మాధవిదేవి తీర్పు వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వం, ఈ.సీ అభ్యర్థనను పరిగణలోకి తీసుకుని..( 2025,) సెప్టెంబర్ (30)లోగా అంటే మూడు నెలల్లోపు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని ఆదేశించారు.( 30) రోజుల్లోగా వార్డుల విభజన చేయాలని సూచించారు. తెలంగాణలో (2024,) జనవరి( 31)తో సర్పంచుల పదవి కాలం ముగిసిన విషయం తెలిసిందే. దాదాపు (15) నెలలు గడిచినప్పటికీ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో ఆశావహులు. హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు తాజా ఆదేశాలతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రక్రియ మొదలు కానుంది.



## కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో రూ 82 లక్షల నిధులతో అదనపు డార్మెటరీ గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి వివేక్

**మంచిర్యాల జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 25**

మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లో రూ. 82 లక్షల నిధులతో నిర్మించనున్న అదనపు డార్మెటరీ గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం జరగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక మరియు మైనింగ్ శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శిక్షా రంగ అభివృద్ధిలో బాలికలకు మరింత అనుకూల వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, సమాజంలో బాలికల విద్యాభివృద్ధి ద్వారానే సమానత్వం సాధ్యమవుతుందన్న దృక్పథంతో ఈ ప్రాజెక్టును తీసుకొచ్చామని మంత్రి పేర్కొన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, పాల్గొని, విద్యారంగంలో ప్రభుత్వం చేస్తున్న చర్యలను ప్రశంసించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థినులు, బోధన సిబ్బంది పాల్గొన్నారు.



## మొహర్రం పండుగ సందర్భంగా పీరీలా చావిడి నిర్మాణానికి ఆర్థిక సహాయం చేసిన బొమ్మెన హరీష్ గౌడ్

**మంచిర్యాల జిల్లా ప్రజాతీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 25**

మంచిర్యాల జిల్లా నెన్నెల మండలంలోని కృష్ణపల్లి గ్రామంలో జరగనున్న పవిత్ర మొహర్రం పండుగను పురస్కరించుకుని, పీరీలా చావిడి నిర్మాణానికి మాజీ ఎంపిటిసి బొమ్మెన హరీష్ గౌడ్ గారు 5,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామస్తులు ఆయన సేవా మనసును కొనియాడుతూ, ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడానికి చేయూతనందినందుకు %ఎం% అజ్జు సల్మాన్ ఖాన్ కృతజ్ఞతలు తెలిపారు గ్రామ యువ నాయకులు బైరి సాయి,గట్టు,శ్రావణ్,కుదురుపాక శ్రీకాంత్,శ్రీనివాస్, రామేశ్, పాల్గొన్నారు

# శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం లో చండీ హోమం

- ముఖ్యఅతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ సతీమణి మంజుల
- రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పెద్ద వెంకట నారాయణ గౌడ్



**భీమదేవరపల్లి: జూన్ 25 (ప్రజా తీర్పు విలేఖరి)**

ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన భద్రకాళి సమేత కొత్తకొండ వీరభద్రస్వామి దేవాలయంలో మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారి సూచనల మేరకు హోమం, చండీయాగం నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం, హుస్నాబాద్ నియోజకవర్గం ప్రజలు సుభిక్షంగా, ఆయుర్ ఆరోగ్యాలతో ఉండాలని, లోకకళ్యాణార్థం ఈరోజు అమావాస్య నందు వీరభద్రుడికి విశేష అభిషేకం మరియు అమ్మవారికి చండీ హోమంలినిర్వహించాలని సంకల్పించడం జరిగింది .ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖామాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ గారి సతీమణి పొన్నం మంజుల గౌడ్ స్వయంగా ఈ హోమంలో పాల్గొనడం జరిగింది. ఈ హోమం వలనవిశేష కార్యసిద్ధి, సకల చరాచర జగత్తు సృష్టికి స్థితి లయకు మూల కారణమైన జగన్మాతను ఆరాధించడం అనాదిగా వస్తున్నది. ఆది తత్వాన్ని నేత్ర మూర్తిగా భావించి ప్రకృతి ఉపాసనే శ్రీవిద్య లలితా పారాయణం, చండీ పారాయణం అని రెండు రకాలుగా ఆధ్యాత్మికవేత్తలు సూచించడం జరిగినది. పురాణాలలో కెల్లా మార్కండేయ పురాణంలో ఈ చండీ మహాత్యాన్ని వర్ణించడం జరిగినది. విజయాలను వరించడంలో బ్రహ్మాది దేవతలు ఆమె వైభవాన్ని కీర్తించే శక్తివంతమైన మంత్రాల కదంబమే చండీ సప్తశతి వీరభద్రుడికి విశేషంగా అమావాస్య రోజు అభిషేకం గావించి అమ్మవారికి చండీ హోమాన్ని నిర్వహించాలని సంకల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా ఆర్థిక సమస్యలు ఆరోగ్య సమస్యలు తొందరగా తొలుగును . ఈ కార్యక్రమంలో అన్నదానం చేసిన రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్ నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ప్రతి అమావాస్య నాడు ఈ హోమం వీరభద్ర స్వామి ఆలయంలో జరుగుతుందని ఆలయ ఈవో కిషన్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఉప ప్రధాన అర్చకులు రాజయ్య, ముఖ్య అర్చకులు రాంబాబు, శ్రీకాంత్ ,అర్చకులు రమేష్ సందీప్ వినయ్ శర్మ శివకుమార్ ,శరత్చంద్ర శ్రావణ్ వీరభద్ర శర్మ, విజయ్ శర్మ, శశాంక్ భరద్వాజ్ సుమంత్ శివాచార్య పాల్గొన్నారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారి మరియు అమ్మవార్లక తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు, పిడిశెట్టి కనకయ్య పూదరి రవీందర్, సిద్ధమల్ల వెంకటేష్, ఊస కోయిల ప్రకాష్ ,గజ్జెల రమేష్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు చిత్రాల స్వరూప ఉపాధ్యక్షురాలు మొక్కల స్రవంతి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పౌష్టికాహారం అందిస్తూ.. పాఠాలు బోధించాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల, ఆకస్మిక తనిఖీ

**ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్, వేములవాడ జూన్ 25**

అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తూ పాఠాలు బోధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల, బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లల హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందిస్తున్న కోడిగుడ్లు, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. పిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ పాఠాలు బోధించాలని సూచించారు. అనంతరం స్థానిక ప్రాథమిక పాఠశాలలో తరగతులను పరిశీలించారు. స్కూల్ లో ప్రధానోపాధ్యాయుడు విధులకు హాజరు కాకపోవడంతో పరిశీలించి, విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్ ను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా నాణ్యత పెంపుకు కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 25(ప్రజాతీర్పు):**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రైవేట్ కు ధీటుగా నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.బుధవారం సోన్ కస్తూర్బా గాంధీ బాలికల వసతి పాఠశాల (కేజీబీవీ)ను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల రిజిస్టర్లు, హాజరు, తరగతి గదులు, వసతిగృహం, మరుగుదొడ్లు, భోజనశాల, స్టోర్‌రూమ్ లను కలెక్టర్ పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసారు. జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన చేయాలని సూచించారు. విద్యార్థుల హాజరు వంద శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని, పాఠశాల పరిసరాలను ప్రతి రోజు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ప్రతి పూట మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. అంతకుముందు పదవ తరగతి విద్యార్థులకు గణితం, ఇతర సబ్జెక్టులపై కలెక్టర్ భోధన చేశారు. బోర్డుపై లెక్కలు చేయించి, ప్రశ్నలు అడిగి విద్యార్థుల సమాధానాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు కొత్త పాఠ్యపుస్తకాలు, నోటుబుకులు, యూనిఫాంలు అందాయా? అన్న విషయాలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. బోర్డు పరీక్షలకు ఇప్పటి నుంచే ప్రణాళికతో సిద్ధం కావాలన్నారు. విద్యార్థులంతా ఉత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ పి.రామారావు, తహసిల్దార్ మల్లేష్, ఎంపీడీవో సురేష్, విద్యాశాఖ అధికారులు పరమేశ్వర్, సలోమి, లింబాద్రి, ప్రవీణ్, ప్రధానోపాధ్యాయులు లతాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రానున్న స్థానిక సర్పంచ్ ఎన్నికల తరుపున గురిజాల కి గురి పెట్టనున్న బీజేపీ

**యువకిశోరం ఆముదాల రమేష్...**

**నర్సంపేట, జూన్ 25, (ప్రజా తీర్పు)**



నర్సంపేట మండలం, గురిజాల గ్రామానికి చెందిన ఆముదాల రమేష్.. చిన్నతనం నుండే చదువుతోపాటు సేవా కార్యక్రమాల్లో తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ముందు ఒడేవాడు. భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సహచరుడు అందరి అభిమానాలు పొందిన యువకుడు, రాణా అడుగుజాడలో నిరంతరం సాహయ సహకారాలు అందిస్తూ గ్రామ ప్రజలలో మంచి పేరు ప్రతిష్టలు పొందిన విజ్ఞుడు. రానున్న స్థానిక సర్పంచ్ ఎన్నికలలో డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సలహాలతో గ్రామ ప్రజల ప్రోత్సాహంతో బిజెపి పార్టీ నుండి బలమైన అభ్యర్థిగా గట్టి పోటీ ఇవ్వనున్నట్లు గ్రామ ప్రజల్లో చర్చలు మొదలయ్యాయి. విద్యావంతుడు సమాజసేవ చేయుటలో ముందున్న యువకిశోరం ఆముదలా రమేష్ . బిటెక్ పూర్తి చేసి.:వ్యాపారం కొనసాగిత్తునే సేవా కార్యక్రమాలు చేపట్టేవారు. తనకున్న అలోచనలతో.. చిన్నతనం నుండే ఎన్సిసి,ఎన్ ఎస్ ఎస్, వాలెంటరిగా ఎన్నో సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. నిరంతరం ప్రజలకి సేవ చేయాలనే ఆలోచనలతో బిజెపి పార్టీలో చేరి తక్కువ సమయంలోనే గ్రామ ప్రజల, బిజెపి పార్టీ అధికారుల మన్నలను పొందినటువంటి యువ నాయకుడు, తన పార్టీకి, కార్యకర్తలకి మంచి పేరు తీసుకొచ్చినటువంటి వ్యక్తి! నర్సంపేట నియోజకవర్గ బీజేవైఎం కన్వీనర్ గా కొనసాగిస్తూ... వార్డు మెంబర్ గా గెలుపొందడం జరిగింది. గ్రామం లో పలు అభివృద్ధి పనులతో పాటు సీసీ రోడ్లు నిర్మాణం, స్మశాన వాటిక ఏర్పాటు, సైడ్ కాలువలు వంటివి నిర్మాణంలో ముందున్నారు, కరోనా సమయంలో కరోనా మహమ్మారి కి భయపడకుండా, కరోనాకు గురైనటువంటి గ్రామ ప్రజలకు తన సొంత ఖర్చులతో నిత్యవసర వస్తువులను అందించిన యువ నాయకుడు. =డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి గ్రామ యువకులచే రక్తదాన కార్యక్రమం నిర్వహించేవారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి పండ్ల పంపిణీ చేస్తూ, నిరుపేద కుటుంబాలకు తన వంతుగా ఆర్థిక సహాయం అందించేవారు. గ్రామ ప్రజలందరూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి ఆదర్శవంతులుగా నిలవాలని ఇటీవలే తమ ఊరిలో డా: బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని బీజేపీ జిల్లా నాయకులు డా: రాణా ప్రతాప్ రెడ్డి తో కలసి ఏర్పాటు చేసి విగ్రహ ప్రతిష్టాపన ప్రారంభించారు .

యువనేత ఆముదాల రమేష్ చేస్తున్నటువంటి కార్యక్రమలను గుర్తించిన ఆయా గ్రామ ప్రజలు తమకు మద్దతుగా ఉంటూ యువ సర్పంచ్ గా ఎన్నుకొనుటకు గ్రామంలోని యువకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతూ సహాయ సహకారాలు అందించాలని కోరారు.

# 29వ తేదీన కోడెల పంపిణీ కార్యక్రమం

- అర్హులైన రైతులు సంబంధిత పత్రాలతో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి
- ఆలయ ఇన్చార్జి ఈవో రాధాబాయి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి

https://rajannasircilla.telangana.gov.in/

**ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్,వేములవాడ జూన్ 25**

ఈ నెల 29వ తేదీన వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలలో కోడెలను పంపిణీ చేయనున్నట్లు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఇన్చార్జి ఈవో రాధాబాయి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడ తిప్పాపూర్ గోశాలలోని 250 కోడెలను ఆదివారం ఉదయం పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా రైతులు అర్హులని స్పష్టం చేశారు. కోడెల కోసం అర్హత కలిగిన రైతులు జిల్లా వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన రైతులు పట్టాదారు పాస్ బుక్ ఆధార్ కార్డ్ మొదలగు సంబంధిత ధ్రువ పత్రాలతో ఈ వెబ్సైట్ https://rajannasircilla.telangana.gov.in/ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. కోడెలు పంపిణీ చేసే రోజున రైతులు ఆన్లైన్లో నమోదు చేసిన ఆయా సర్టిఫికెట్లు పత్రాలు వెంట తీసుకురావాలని తెలిపారు. అర్హులైన రైతులకు మాత్రమే జియో ట్యాగింగ్ కలిగి ఉన్న కోడెలను పంపిణీ చేయనున్నామని స్పష్టం చేశారు. జియో ట్యాగింగ్ ఉన్న కోడెలు, వెబ్సైట్ లో రైతుల వివరాలు నమోదు చేయడంతో జీవాలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణను పరిశీలించవచ్చనిస్పష్టం చేశారు. కోడెలను తీసుకువెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా పక్కాగా చూసుకోవాలని సూచించారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ వ్యతిరేక దినోత్సవం

**ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్, జూన్ 25**




రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి అధ్యక్షతన ఎమర్జెన్సీ వ్యతిరేక దినం బుధవారం జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధీ వరకు నల్ల బ్యాడ్జీలతో మౌన నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి మాజీ ఎంపీ శ్రీ బూర నర్సయ్య గౌడ్ హాజరయ్యారు.ఈ కార్యక్రమం తదనంతరం ఎమర్జెన్సీ రోజుల్లో వ్యతిరేకంగా పోరాడి జైలుకు వెళ్లినటువంటి వ్యక్తులను ప్రభాకర్ రావు, కస్తూరి గాల్ రెడ్డి లను సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమర్జెన్సీ వ్యతిరేక దినోత్సవం ( యాంటీ ఎమర్జెన్సీ డే ) అనేది భారతదేశంలో ప్రతి సంవత్సరం జూన్ 25న జరుపుకుంటారు. 1975లో ఇందిరా గాంధీ ప్రభుత్వం విధించిన అత్యవసర పరిస్థితిని వ్యతిరేకిస్త ఈ రోజును జరుపుకుంటున్నామని అన్నారు.ఆ సమయంలో ప్రజాస్వామ్య హక్కులు, వ్యక్తిగత స్వేచ్ఛలను కాలరాశారని, దానిని వ్యతిరేకిస్తూ నేటికి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రోజున నిరసన వ్యక్తం చేశారు.1975 జూన్ 25 నుండి 1977 మార్చి వరకు దాదాపుగా 21 నెలలు అప్పటి భారత ప్రధాని ఇందిరా గాంధీ దేశంలో అత్యవసర పరిస్థితిని విధించారు.ఈ సమయంలో, పౌరుల ప్రాథమిక హక్కులను, స్వేచ్ఛలను ప్రభుత్వం హరించివేసింది.ఎమర్జెన్సీ వ్యతిరేక దినోత్సవం ఈ రోజున, ఎమర్జెన్సీ కాలంలో జరిగిన అక్రమాలను,అణచివేతలను ప్రజలు గుర్తు చేసుకుంటారు. ప్రజాస్వామ్యం,భావ ప్రకటన స్వేచ్ఛ యొక్క ప్రాముఖ్యతను ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటారు. ఎమర్జెన్సీ సమయంలో జరిగిన అక్రమాలను, అణచివేతలను ఈ సందర్భంగా ప్రజలకు గుర్తు చేస్తూ, ప్రజాస్వామ్యం, భావ ప్రకటన స్వేచ్ఛల ప్రాముఖ్యతను నొక్కి చెబుతారు.ఎమెర్జెన్సీ సమయంలో నియంత ఇందిరాగాంధీ తన ప్రత్యర్థులను జైలుపాలు చేయడంతోపాటు ప్రజాస్వామ్య హక్కులను హరించివేసింది.రాజ్యాంగం కల్పించిన పౌరహక్కులు హరించివేయబడ్డాయి. ప్రచార, ప్రసార మాధ్యమాలపై ఆంక్షలు అమలయ్యాయి. పత్రికలపై ముందస్తు సెన్సార్ షిప్ ప్రవేశపెట్టారు. ఏ వార్త అయినా సంబంధిత ప్రభుత్వ అధికారి ఆమోదిస్తే తప్ప ప్రచురణకు నోచుకోని పరిస్థితి నెలకొంది. ఆర్ ఎస్ ఎస్ తో సహా అనేక సంస్థలను నిషేధించారు. క్రమశిక్షణ పేరుతో ప్రభుత్వ ఉద్యోగులపై ఆంక్షలు, నిఘా మొదలైంది. నియంత ఇందిరాగాంధీ, ఆమె పాలనకు వ్యతిరేకంగా ఏ చిన్న వ్యాఖ్య చేసినా అరెస్ట్ చేసి జైలులో పెట్టే పరిస్థితి ఏర్పడింది. ఇందిర కుమారుడు సంజయ్ గాంధీ పెత్తనం నడిచింది. నిర్బంధ కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు జరిగాయి.రహదారుల విస్తరణ పేరుతో ముందస్తు నోటీసులు లేకుండా ఇళ్లను కూల్చివేశారు. ఇలా అంతటా నిర్బంధ విధానాలు కొనసాగాయి. అయితే ఈ పరిణామాలతో సాధారణ ప్రజలు భయభ్రాంతులకు గురైనప్పటికీ, ప్రతిపక్ష రాజకీయ నాయకులు, ఆర్ ఎస్ ఎస్ వంటి స్వచ్ఛంద సంస్థలు మౌనంగా ఊరుకోలేదు. ఇందిరా నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా అజ్ఞాత ఉద్యమాన్ని నిర్వహించాయి. ప్రభుత్వ అవకతవక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలలో చైతన్యం తీసుకువచ్చాయి. అనేక వేలమందిని నిర్బంధించినప్పటికీ దేశవ్యాప్తంగా అజ్ఞాత ఉద్యమం కొనసాగింది. ఈ ఉద్యమానికి నేతృత్వం వహించి, సమన్వయంతో విజయవంతమైన పోరాటం కొనసాగించిన ఘనత ఒక్క ఆర్ ఎస్ ఎస్ (రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్)కె దక్కుతుంది .ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 23 జిల్లాలకు చెందిన సుమారు 250 మందిని %-%మీసా’ చట్టం కింద అరెస్ట్ చేశారు.21 నెలలపాటు మహా ఉధృతంగా సాగిన అజ్ఞాత ఉద్యమ ఫలితంగా 1977 మార్చి మూడవ వారంలో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల్లో శ్రీమతి ఇందిరా గాంధీతోసహా కాంగ్రెస్ పార్టీకి ఘోర పరాజయం సంభవించింది. పాత కాంగ్రెస్, భారతీయ జనసంఘ్, లోక్ దళ్, సోషలిస్ట్ పార్టీల విలీనంతో ఏర్పడిన జనతాపార్టీ లోక్ సభ ఎన్నికల్లో ఘనవిజయం సాధించింది.ఈ అఖండ విజయం భారత పోరులది, ప్రజాస్వామ్యానిదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్ర మహేష, అల్లాడి రమేష్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ మ్యాన రాంప్రసాద్,ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి దేవేందర్ యాదవ్, కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ ఆడెపు రవీందర్,సిరిసిల్ల అసెంబ్లీ కన్వీనర్ మల్లారెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి, ఓబిసి మోర్చా అధ్యక్షులు నంద్యాడపు వెంకటేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీమతి పల్లం అన్నపూర్ణ, జిల్లా అధికార ప్రతినిధి నవీన్ యాదవ్, బంధారపు లక్ష్మారెడ్డి, ప్రసాద్ రెడ్డి, దేవసాని కృష్ణ,జిల్లా కార్యదర్శి గజ బింకర్ చందు, జిల్లా కౌన్సిల్ మెంబర్ నాగుల శ్రీనివాస్,వెంకటేశ్వరరావు, అంజా గౌడ్,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ జూకంటి అఖిల్, మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నే హరీష, మరియు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గొల్ల కురుమల ఆత్మగౌరవ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**ఖానాపురం జూన్ 25 (ప్రజా తీర్పు)**

మండలంలోని కొత్తూరు గ్రామంలో గొల్ల కురుమల ఆత్మగౌరవ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.. ఖానాపురం మండల గొల్ల కురుమల ప్రతినిధులు ఆబోతు అశోక్ యాదవ్, కోరే సుధాకర్, బూస అశోక్ యాదవ్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా నర్సంపేట నియోజకవర్గ యాదవ సంఘాల జేఏసీ కన్వీనర్, గొల్ల కురుమ యూత్ రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 18 నెలలుగా గొల్ల కురుమలకు మంత్రి పదవి ఇవ్వకుండా గొల్ల కురుమలను చులకనగా చూస్తుందని ఇలాంటి ఘటన ఇలాంటి చర్య 60 ఏళ్లుగా ఎన్నడూ జరగలేదని ఇప్పటికైనా గొల్ల కురుమల మేల్కొని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పై యుద్ధం చేయాల్సిన అవసరం ఆసన్నమైందని అన్నారు.. ముఖ్యంగా రేవంత్ రెడ్డి కుట్రపూరితంగా గొల్ల కురుమలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని అన్నారు.భారతదేశ వ్యాప్తంగా ఉన్న గొల్ల కురుమలను ఈ రాష్ట్రంలో చిన్న చూపు చూస్తే. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుందని అన్నారు. ఈ నెల 30న ఇంద్రపార్క్ హైదరాబాదులో జరుగు ఆత్మగౌరవసభను రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో గొల్ల కురుమలు తరలిరావాలని అన్నారు.. ఖానాపురం మండల అధ్యక్షులు ఆబోతు అశోక్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి అనేక సేవలు చేసిన గొల్ల కురుమల జనాభా తమాషా ప్రకారం అన్ని పదవులలో అవకాశం కల్పించాలని ముఖ్యంగా ఐదు కార్పొరేషన్ చైర్మన్ లను, మూడు ఎమ్మెల్సీలను, గొల్ల కురుమల దేవస్థాన చైర్మన్ లను, గొల్ల కురుమల కార్పొరేషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఈ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని అన్నారు.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ గొల్ల కురుమ నాయకులు కోరే సుధాకర్, బుస అశోక్, ఆబర్ల విక్రమ్ మర్రి ప్రశాంత్, ఆబోతు రవికుమార్, భాష బోయిన ఐలయ్య, రాధారపు వీరస్వామి, కోరే రాములు కురుమ, మజ్జిగ రమేష్, బండారు మల్లయ్య, బూస ఐలయ్య, జంగిలి రాజు, కోరే రాము, నాంచారి కుమార్ తదితరులు వివిధ గ్రామాల గొల్ల కురుమల ప్రతినిధులు పాల్గొన్నారు



## అగ్రహారం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం ఒకరు అక్కడికక్కడే మృతి

**ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్, వేములవాడ జూన్ 25**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది.స్థానికుల వివరాలు ప్రకారం... కామారెడ్డి జిల్లా బిక్కునూరు మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన శేఖర్ అనే వ్యక్తి దుర్మరణం చెందాడు.శేఖర్ స్థానికంగా ఓ పెట్రోల్ బంక్‌లో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. బుధవారం ఉదయం రోడ్డు క్రాస్ చేస్తున్న టాటా ఏసీ వాహనాన్ని అతివేగంగా వచ్చి శేఖర్ ఢీకొట్టాడు. అతివేగంగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.ఈ ప్రమాదం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. జిల్లాలో జరుగుతున్న వరుస ప్రమాదాలతో వాహనదారులంతా నెమ్మదిగా జాగ్రత్తగా వాహనాలను నడపాలని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించాలని పోలీసులు సూచిస్తున్నారు.



## జిల్లా స్థాయిలో రాష్ట్ర క్రీడల ఎంపిక పోటీలు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్25(ప్రజాతీర్పు):**

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేయడానికి బుధవారం నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో జిల్లా స్థాయి ఎంపిక పోటీలను నిర్వహించారు. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ అనుమతితో ఈపోటీలునిర్వహించబడ్డాయి.ఈ ఎంపిక పోటీలలో మొత్తం 46 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. 9 క్రీడా విభాగాలలో నిర్వహించిన ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జూలై 1 నుండి హైదరాబాద్ హకీంపేట్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి క్రీడల కోసం ఎంపిక చేసినట్లు డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకులు శ్రీకాంత్, పెటా సెక్రటరీ భోజన్న, ఎస్జిఎఫ్ సెక్రటరీ రవీందర్ గౌడ్, పీడీలు, పీఈటీలు, విద్యార్థులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ సరస్వతీ శిశుమందిర్ సందర్శించిన స్వశోధన్ ట్రస్ట్ సభ్యులు

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ జూన్ 25)**

కరీంనగర్‌లోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్వశోధన్ ట్రస్ట్ సభ్యులు సందర్శించారు. పాఠశాలలో అమలు చేస్తున్న విద్యా కార్యక్రమాలు, విద్యార్థుల ప్రగతి, బోధన పద్ధతులను సమీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. సుమారు వెయ్యి మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలలో ప్రశాంతమైన వాతావరణంలో నాణ్యమైన విద్యను అందిస్తున్నందుకు వారు పాఠశాల యాజమాన్యం సిబ్బందిని అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ రాజమౌళి వివరించిన ప్రకారం, ట్రస్ట్ సభ్యులు పాఠశాలలో డిజిటల్ విద్యను మరింత బలోపేతం చేసేందుకు 28 డిజిటల్ బోర్డులు, 30 కంప్యూటర్లను అందజేయాలని నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు విద్యా రంగంలో మరిన్ని ఆధునిక సాంకేతిక సౌకర్యాలను పొందగలరని, దాంతోపాటు డిజిటల్ లెర్నింగ్ పట్ల అవగాహన పెంపొందుతుందని ట్రస్ట్ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మహోన్నత సహకారానికి పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధి కోసం ఇలాంటి సహకారాలు భవిష్యత్తులోనూ కొనసాగుతాయని, విద్యార్థుల విజయాలు సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ రాజమౌళి గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డా. ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, తణుకు మహేష్, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, గోలి పూర్ణచందర్, కొత్తూరి ముకుంద%శీ%, గట్టు రాం ప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకులాదేవి తదితరులు పాల్గొన్నారు.

## కాలానుగుణ వ్యాధుల నిర్మూలనకు ముందస్తు చర్యలు తీసుకోవాలి

**అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్25(ప్రజాతీర్పు):**



జిల్లాలో వర్షాకాలంలో వ్యాపించే కాలానుగుణ వ్యాధుల నియంత్రణకు వైద్యశాఖ పటిష్ట చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్లో జిల్లా వైద్యాధికారులతో సమావేశం నిర్వహించిన ఆయన, కాలానుగుణ వ్యాధుల నివారణ, టిబి వ్యాధి నిర్మూలన తదితర అంశాలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాకాలంలో వ్యాధులు విస్తరించే ప్రమాదం ఉన్నందున ముందుగానే ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరిపడినన్ని వ్యాధి నిర్ధారణ కిట్లు, ఔషధాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. టిబి వ్యాధిని నిర్మూలించేందుకు టిబి ముక్త భారత్ కార్యక్రమం పరిధిలో అధికారులు పూర్తిస్థాయిలో కృషి చేయాలని ఆదేశించారు. టిబి బాధితులకు సమయానికి వైద్య సేవలు అందించి, వారిని ఆరోగ్యవంతులుగా మార్చాల్సిన బాధ్యత వైద్యాధికారులదేనని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా. రాజేందర్, డి.సి.ఎచ్ డా. సురేష్, వైద్య శాఖ అధికారులు రవీందర్, రాజా రమేష్, ఆశిష్ రెడ్డి, బోజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# "వంద రోజుల ప్రణాళిక ఏమైంది?"

**కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**(రంగారెడ్డి జిల్లా ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)...**



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని సరూర్నగర్ డివిజన్ హుడా కాంప్లెక్స్ వద్ద ఎస్ఎన్‌డిపి (%హచీఞా%) నాలా పనులను పర్యవేక్షించిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో మొదటి దశ పనులు విజయవంతంగా పూర్తయ్యాయని, రెండో దశకు సంబంధించిన నిధులు కూడా మంజూరు అయ్యాయని గుర్తు చేశారు. అయితే కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు ఆగిపోయాయని పేర్కొన్నారు. ప్రస్తుతం తిరిగి ప్రారంభించిన ఈ పనులు వచ్చే ఆరు నెలల్లో పూర్తవుతాయని అంచనా వేశారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ముంపుకు గురి కాకుండా తాత్కాలికంగా కాంప్లెక్స్ నుంచి అంబేద్కర్ నగర్ నాలాకు కలిపే మార్గాన్ని ఏర్పాటు చేసేందుకు సంబంధిత అసోసియేషన్లతో చర్చించి సమ్మతించుకున్నట్టు తెలిపారు. కానీ ప్రధానంగా నాలాలోని చెత్త, మట్టిని తొలగించకుండా వదిలేయడం వల్ల ముంపు పరిస్థితి తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆమె కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసారు"100 రోజుల ప్రణాళిక అంటూ ప్రజలను మభ్యపెట్టే బదులు, ప్రజా సమస్యలపై గైడెన్స్ ఏమి ఉన్నాయి? అమలు దిశగా మీరు ఏ విధివిధానాలను చేపడుతున్నారు?" అంటూ తీవ్రంగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో లోకసాని కొండల్ రెడ్డి,ధర్పల్లి అశోక్, ఇంటూరి అంకిరెడ్డి,సుశీల రెడ్డి, గౌని శ్రీనివాస్ గౌడ్, రాజేష్, మహేందర్,రాజు యాదవ్, సునీల్ యాదవ్, అరుణ్ కుమార్,ఉత్తిపల్లి శ్రీనివాస్, హుడా కాంప్లెక్స్ సభ్యులు మల్లారెడ్డి, అనూప్ రాజా, సుధామా, సలీం, కిరణ్ కుమార్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి: చల్మెడ

**పట్టణంలో ముద్రకోల వెంకన్న ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్**

**ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్, వేములవాడ జూన్ 25**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ముద్రకుల వెంకన్న ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి లక్ష్మీనరసింహారావు బుధవారం ప్రారంభించారు. పట్టణంలోని 17వార్డు మాజీ కౌన్సిలర్ ముద్రకోల వెంకన్న ఆధ్వర్యంలో ఐబీపీ గ్యాస్ గోదాం మైదానంలో ఏర్పాటుచేసిన ముద్రకోల వెంకన్న ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ ను చల్మెడ లక్ష్మీనరసింహారావు టాస్ వేసి ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులతో మాట్లాడి టోర్నమెంట్ ను విజయవంతం చేయాలన్నారు. యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడల్లో రాణించి వారి ప్రతిభ చాటుకోవాలన్నారు.యువతను ప్రోత్సహించి ఇలాంటి టోర్నమెంట్ ను నిర్వహిస్తున్న నిర్వాహకులు మాజీ కౌన్సిలర్ ముద్రకోల వెంకటేశం ను ఆయన అభినందించారు. అనంతరం చల్మెడకి నిర్వాహకులు, క్రీడాకారులు శాలువతో సత్కరించి సన్మానించారు. మూడు రోజులపాటు జరిగే ఈ టోర్నమెంట్లో 17వ వార్డు నుండి నాలుగు జట్లు పాల్గొంటున్నాయన్నారు. శుక్రవారం ఫైనల్ జరుగనున్నట్లు టోర్నమెంట్ నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్ లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, జోగిని శంకర్, సిరిగిరి చందు, గోలి మహేష్, నాయకులు కొండ కనుకయ్య, అంజద్ పాషా, సందీప్, పర్వేజ్, గణేష్, రాకేష్, గోసుకుల రవి, మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, టోర్నమెంట్ నిర్వాహకులు వడ్లురి విష్ణు, మిరియాల సంతోష్, కందుకురు తారక్, శీలం విజయ్ యాదవ్, మద్దినేని హరిక్రిష్ణ తదితరులు ఉన్నారు.



## కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**చెర్లపల్లి ప్రజా తీర్పు ప్రతినిధి (వినోద్):-**

తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.బుధవారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఐ జి కాలనీ మరియు విద్యా మారుతి నగర్ లో పర్యటించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా చర్లపల్లి డివిజన్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో దళితులకు ఒరిగిందేమీ లేదు

- దళిత హక్కుల పోరాట సమితి జాతీయ కౌన్సిల్ సభ్యులు బోయిని అశోక్

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ జూన్ 25)**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచిన దళితులకు ఎస్సీ కార్పొరేషన్ నిధులు ఎవరికి అందకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అని దళిత హక్కుల పోరాట సమితి జాతీయ కౌన్సిల్ సభ్యులు బోయిని అశోక్ అన్నారు. కరీంనగర్ జిల్లా ముఖ్యుల సమావేశం బద్దం ఎల్లారెడ్డి భవన్ లో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని తిరుపతి అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశంలో అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చి దళిత సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. ఇండస్ట్రియల్ లోన్, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాస్,చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన అన్నారు. దళిత హక్కుల పోరాట సమితి గ్రామ మండల స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసుకొని సభ్యత్వాలు చేర్పించే కార్యక్రమాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిహెచ్ పిఎస్ నాయకులు పార్నంది రాజకుమార్, బోయిని పటేల్, మహిళ నాయకురాలు శారద ఎస్ నాంపల్లి,అందె సంపత్, అందె వెంకట్, ఏ పుల్లయ్య, రాజు, సంపత్ తదితరులుపాల్గొన్నారు.

## మహేశ్వరం మండల కేంద్రంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

- తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో వ్యవసాయం దండగ కాదు.. పండుగ
- వ్యవసాయం రైతాంగానికి 1,05,266 కోట్లు కేటాయించిన కాంగ్రెస్ ప్రభుత్వం
- సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజులపల్లి నరసింహ గణపురం రాజు

**(రంగారెడ్డి జిల్లా ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)**




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కలుగుదీరిన ఏడాది ఉన్నారా కాలంలోనే అన్నదాతల ఆత్మ గౌరవాన్ని రైతుల చెమట చుక్కలకి ప్రజా ప్రభుత్వం అందించిన భరోసాగా అభివర్తొమ్మిది రోజులలోనే 9 వేల కోట్ల రూపాయలను సుమారు 70 లక్షల పదకొండు వేల 984 మంది రైతుల ఖాతాల్లో జమ చేసినందుకుగాను కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి పట్ల ఆశిస్తూ ముఖ్యమంత్రి చిత్రపటానికి మహేశ్వరం మండల కేంద్రంలో పాలాభిషేకం చేసిన అనంతరం రైతులకు మిఠాయిలు పంచుతూ రైతు భరోసా విజయోత్సవ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజులపల్లి నరసింహ, మరియు పెద్దపులి నాగారం గ్రామ శాఖ అధ్యక్షులు గణపురం రాజు, ఈ యొక్క కార్యక్రమంలో రైతులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

# మాదక ద్రవ్యాలకు ప్రజలు దూరంగా ఉండాలి - పఠాన్ చెరు డిఎస్పి ప్రభాకర్

**పఠాన్ చేరు ప్రజాతీర్పు ప్రతినిధి**



మత్తు పదార్థాలవల్ల మానవాళికి పెనుముప్పు పొంచివుందని మాదక ద్రవ్యాల వ్యతిరేకంగా ప్రతియొక్కరు సైనికుల్లా పనిచేయాలని పఠాన్ చెరు డిఎస్పి ప్రభాకర్ పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం జూన్ 26ను పురస్కరించుకొని నిర్వహిస్తున్న వారోత్సవాలో భాగంగా బొల్లారంలోని సూర్యదేవరా ఫంక్షన్ హాల్లో ఐడిఎ బొల్లారం ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల వాడకంవల్ల కలిగే దుష్ఫలితాల గురించి పఠాన్ చెరు డిఎస్పి ప్రభాకర్ వివిధ రంగాల్లో పనిచేస్తున్న డ్రైవర్లకు, పరిశ్రమ వర్గాలకు, పలు సేవా సంస్థలు, పాఠశాలలకు చెందిన వ్యక్తులతో నిర్వహించిన ప్రతిజ్ఞ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని అవగహనా కల్పించారు. ప్రతి పౌరుడు తన బాధ్యతగా డ్రగ్స్ కి వ్యతిరేకంగా పోరాటం చేయాలని సూచించారు. ఎక్కడైనా ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం మరియు సంగారెడ్డి జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు డిఎస్పి ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాలకు బానిసను కామని,మాదక ద్రవ్యాలకు బానిసలూ కాకుండా భాధ్యతగల పౌరులుగా ఉంటామని కార్యక్రమంలో పాల్గొన్న ప్రతియొక్కరితో ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో బొల్లారం సబ్ ఇన్స్పెక్టర్ దశరథ,కృష్ణ రెడ్డి,పోలీస్ సిబ్బంది, వివిధ రంగాల్లో పనిచేస్తున్న డ్రైవర్లు, పలు సేవా సంస్థల ప్రతినిధులు, పాఠశాలల కరెస్పాండెంట్లు, పరిశ్రమల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## అబ్దుల్లాపూర్ మెట్ మండలంలో పలు గ్రామాలలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల కార్యక్రమాలలో పాల్గొన్న గౌరవ ఎమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి గారు

**(రంగారెడ్డి జిల్లా ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)...**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండలం అబ్దుల్లాపూర్ మెట్...కవాడిపల్లి...బండరావిరాల...చిన్న రావిరాల...బాటసింగారం....జాఫర్ గూడ.... ఇనాంగూడ...లష్కర్ గూడ గ్రామాలలో రూ..సుమారు 1:43 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న పలు అభివృద్ధి పనులను గౌరవ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి గారు ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ చిలుక మధుసూదన్ రెడ్డి...వైస్ చైర్మన్ శ్రీ %జ‌న%,భాస్కర చారి తో పాటు పలువురు అధికారులు...మాజీ ప్రజా ప్రతినిధులు...కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు మీర్పేట్ మున్సిపల్. మొక్కలు నాటే కార్యక్రమం

### ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా మాజీ లిఅధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి

**(రంగారెడ్డి జిల్లా ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)...**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జన సంఘ్ వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో బూతు అధ్యక్షులు మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది 156 157 బూతుల అధ్యక్షులు సత్యనారాయణ రావు సునంద శక్తి కేంద్ర ఇన్చార్జ్ స్థానిక మాజీ కార్పొరేటర్ మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమము న్యూ గాయత్రి నగర్ లో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి, స్థానిక మీర్పేట 2 మున్సిపల్ అధ్యక్షులు తులసి ముఖేష్ సుల ప్రభాకర్ సోమేశ్వర్ గాజుల మధు సత్తయ్య సుధాకర్ కాశీరాం శ్రీనివాస్ మహాజన్ వేణుగోపాల్ రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి హైందవి అనిల్ ఈ కార్యక్రమం ఎమినేట్ స్కూల్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ఆరు గారెంటీలను అమలు చేయాలి

- పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి
- అర్హులైన నిరుపేదలకు - ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి
- బొగ్గు గని కార్మికులకు సొంత -ఇంటి కలను నెరవేర్చాలి
- సింగరేణి కి నూతన బొగ్గు - లాక్కులను కేంద్ర ప్రభుత్వం కేటాయించాలి



**మంచిర్యాల జిల్లా ప్రజాతీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 25**

మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను చిత్తశుద్ధితో అమలుపరచాలి అని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ అన్నారు మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రంలోని భగత్ సింగ్ భవన్లో తాండూర్ మండల స్థాయి కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను చిత్తశుద్ధితో అమలుపరచాలి ఆపరేషన్ కగారు పేరుతో కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీ పైన జరుపుతున్న మారన హెూమాన్ని వెంటనే రద్దు చేసుకొని వారితో శాంతి చర్చలు జరిపి మానవ హక్కులను కాపాడాలి గిరిజనులు వ్యవసాయం చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి అలాగే ఎన్నికల హామీలో భాగమైన పేద వర్గాలకు నూతన రేషన్ కార్డును వెంటనే ఇవ్వాలి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీ ప్రకారం కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వాలి ఇందిరమ్మ ఇళ్లలో జరుగుతున్న అవకతవకలను అరికట్టి అర్హులైన ఇల్లు లేని పేద ప్రజలకు మాత్రమే ఇల్లు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి, మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో ఉన్న బొగ్గు గమల ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం 16% ఇంటికి రాయితి యాజమాన్యం చెల్లించాలి బొగ్గు గని కార్మికులకు సొంత ఇంటి పథకంలో భాగంగా రెండు గుంటల భూమి దానికి సంబంధించిన బడ్జెట్ సపోర్టును యాజమాన్యం కల్పించాలి,భారత కమ్యూనిస్టు పార్టీ దాని అనుబంధ ప్రజా సంఘాలు మంచిర్యాల జిల్లాలో బలమైన నిర్మాణం కలిగి ఉన్న నేపథ్యంలో పార్టీ ఆఫీసుకు జిల్లా కేంద్రంలో ఒక ఎకరం భూమి కేటాయిస్తూ. ఆఫీసు నిర్మాణానికి బడ్జెట్ సపోర్ట్ ను కూడా రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలి సింగరేణిలో 24-25 సంవత్సరానికి సంబంధించిన సింగరేణి లాభాలను ప్రకటించి గని కార్మికులకు 40% వాటాను ప్రకటించాలి సింగరేణికి నూతన బొగ్గు బ్లాకులను కేంద్ర ప్రభుత్వం కేటాయించాలి మందమర్రి మున్సిపాలిటీ పారిశ్రామిక ప్రాంతము కనుక 1/70 యాక్టును పరిగణలోకి తీసుకోకుండా వెంటనే మునిసిపల్ ఎన్నికలు నిర్వహించాలి అలాగే మందమర్రిలో అసంపూర్తిగా ఉన్న తోళ్ల పరిశ్రమను పునరుద్ధరించి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి ఓరియంట్ సిమెంట్ కంపెనీ దేవపూర్ యందు భూములు కోల్పోయిన రైతులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారంతో పాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలు యాజమాన్యం కల్పించాలి తాండూరు మండలంలో జ్యోతిరావు పూలే పాఠశాలకు సొంత భవనం లోకి మార్చాలని క్రీడా మైదానాలు పల్లె ప్రకృతి వనాలపై ప్రభుత్వం నిర్లక్ష్యం విడాలని పలు తీర్మానాలు మండల కమిటీ ఆధ్వర్యంలో చేశారు ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శిగా రెండోసారి ఎన్నికైన లక్ష్మణులకు మండల కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో కప్పి సత్కరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ తాండూర్ మండల కార్యదర్శి జిల్లా సమితి సభ్యుడు సాలిగామ సంతోష్ ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి కొండు బాణేష్ మాజీ ఎంపీపీ కామెర మల్లయ్య మండల సహాయ కార్యదర్శి నరాల ప్రహ్లాద్ మలిశెట్టి సత్యనారాయణ పట్టి శంకర్ వాసాల నాగరాజు కురిసింది తిరుపతి దాసరి లక్ష్మి పుట్ట భీమక్క సముద్రాల ఆనంద్ కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది

# రైతు క్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

### రైతులకు రైతు భరోసా నిధులు విడుదల

**పఠాన్ చేరు ప్రజాతీర్పు ప్రతినిధి**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని పటాన్చెరువు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం జిన్నారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విజయోత్సవ సంబరాల్లో కాటా శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గ రైతులకు రైతు భరోసా నిధులు విడుదలైన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కార్యకర్తలతో కలిసి పాలాభిషేకం చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్ చెరు నియోజకవర్గంలో 27,000 మంది రైతులకు 30 కోట్ల భరోసా నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం తొమ్మిది రోజుల్లో 9000 కోట్ల భరోసా నిధులు విడుదల చేసిందని చెప్పారు. ప్రతిపక్షా నేతలు రాజకీయ లబ్ది కోసమే ధర్నా చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి , ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి , మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి , ఆత్మ కమిటీ డైరెక్టర్ లక్ష్మా రెడ్డి , కాంగ్రెస్ నాయకులు వడ్డే కృష్ణ , వీరారెడ్డి , శ్రీకాంత్ రెడ్డి , మున్సిపల్ మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ , శ్రీధర్ రెడ్డి , నర్సింగరావు , మాజీ ఎంపీటీసీ రాజు , చక్రపాణి , యువజన నాయకులు బషీర్ , ఇమ్రాన్ , సోహైల్ , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## కన్నప్ప రిలీజ్.. వారికి మంచు విష్ణు స్ట్రాంగ్ వార్నింగ్ ..

# అలా చేస్తే సహించేదిలేదంటూ..

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప మరికొన్ని గంటల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. పలు మార్లు వాయిదా పడిన ఈ మూవీ శుక్రవారం (జూన్ 27) ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో రిలీజ్ కానుంది. అయితే ఈ సినిమా విడుదలకు ముందు మంచు విష్ణు సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టాడు. కన్నప్ప సినిమా విడుదలకు అవసరమైన అన్ని అనుమతులు మేం పొందాం. ఇక సినిమా విమర్శకులు ముందుగా మా సినిమా చూడాలి. సినిమాలోని కంటెంట్‌ను గౌరవించాలి. మా సినిమా ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకోవాలి. అలాగే మా సినిమా గురించి తమ అభిప్రాయాలను పంచుకోవచ్చు . అలాగనీ ఎవరైనా సరే కావాలని సినిమాని టార్గెట్ చేసి, నెగిటివ్‌గా చెప్తే కఠిన చర్యలు తీసుకుంటాం. రాజ్యాంగం ఇచ్చిన భావ ప్రకటనా స్వేచ్ఛను మేం గౌరవిస్తాము. అలాగనీ ద్వేషపూరిత భాషను సహించలేం. కేరళ హైకోర్టు ఇటీవల ఉత్తర్వుల ప్రకారం, ఏదైనా సృజనాత్మక కళను ఉద్దేశపూర్వకంగా విమర్శించడం లేదా కించపరచడం నేరం అని తీర్పు చెప్పింది. అలాగే సోషల్ మీడియాలో లేదా ఏదైనా ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లో మా సినిమా కు సంబంధించిన చిత్రాలు, వీడియోలు ప్రదర్శించడం కూడా నిషేధం. వీటిని ఎట్టి పరిస్థితుల్లో సహించం. అలా చేసే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం’ అని మంచు మనోజ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. అంటే సింపుల్‌గా చెప్పుకొంటే కన్నప్ప సినిమాకు సంబంధించిన ఎవరైనా క్రిటిక్స్, యూట్యూబర్స్ నెగిటివ్‌గా చెప్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంచు విష్ణు టీమ్ వార్నింగ్ ఇచ్చింది. ఇప్పుడు ఈ విషయం కాస్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.





## స్టార్ హీరో సినిమా నుంచి శ్రీలీల అవుట్..! షూటింగ్ మధ్యలోనే తీసేసిన మేకర్స్..?

ప్రస్తుతం టాలీవుడ్ లో క్రేజీ బ్యూటీగా దూసుకుపోతుంది అందాల భామ శ్రీలీల. కన్నడ ఇండస్ట్రీ నుంచి వచ్చిన ఈ అమ్మడు బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసి మెప్పిస్తుంది. పెళ్లి సందడి సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ కు పరిచయమైంది శ్రీలీల. తొలి సినిమానే దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు దర్శకత్వ పర్యవేక్షణలో చేసింది ఈ చిన్నది. ఆతర్వాత మాస్ మహారాజ రవితేజ హీరోగా నటించిన ధమాకా సినిమాలో హీరోయిన్ గా చేసింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. కానీ ఆ తర్వాత శ్రీలీల చేసిన సినిమాలేవీ బాక్సాఫిస్ దగ్గర విజయాన్ని సాధించలేకపోయాయి. స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ లు అందుకున్నప్పటికీ ఈ అమ్మడి అనుకున్నంత సక్సెస్ మాత్రం రాలేదు. భగవంత్ కేసరి సినిమా హిట్ అయినప్పటికీ ఆ హిట్ బాలయ్య ఖాతాలోకి వెళ్ళిపోయింది. మహేష్ బాబు గుంటూరు కారం సినిమాలో నటించినా కూడా ఆ సినిమా కూడా నిరాశపరిచింది. చివరగా నితిన్ తో రాబిన్ హుడ్ సినిమా చేసింది. కానీ ఈ సినిమా కూడా నిరాశపరిచింది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో నటిస్తుంది ఈ అమ్మడు. అలాగే అక్కినేని అఖిల్ హీరోగా నటిస్తున్న లెనిన్ అనే సినిమాలోనూ హీరోయిన్ గా నటిస్తుంది. మొన్నామధ్య ఈ సినిమా నుంచి పోస్టర్ ను కూడా విడుదల చేశారు. అయితే ఇప్పుడు అఖిల్ సినిమా నుంచి శ్రీలీల తప్పుకుందని తెలుస్తుంది.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, RNI Reg no. APTEL/2001/5268 printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020